నీరజ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

ఇంద్రారెడ్డికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 18 : మండల పరిధిలోని సోలిపేట గ్రామ టీడీపీ జిల్లా సీనియర్ నాయకుడు బీరవోలు ఇంద్రారెడ్డి సతీమణి నీరజ మృతి చెందగా.. శుక్రవారం ఆమె మృతదేహాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, నాయకులు యాదగిరి, పరమేశ్, సుధాకర్, సూర్యనారాయణ, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షకు 50 కేంద్రాలు : కలెక్టర్

కేసారం వద్ద డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, అక్టోబర్ 18 : డిసెంబర్ 15, 16వ తేదీల్లో నిర్వహించే గ్రూప్ -3 పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 50 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. టీజీపీఎస్‌సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. సూర్యాపేటలో 30, కోదాడలో 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పేపర్లు భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్‌లో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి : కలెక్టర్

పట్టణ ప్రజలకు మౌలిక వసతులు, పారిశుధ్యం, నీటి సరఫరా సేవలందించడంలో అధికారులు అలసత్వం వహించకుండా మెరుగైన సేవలందించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మున్సిపల్, పబ్లిక్ హెల్త్, మిషన్ భగీరథ, మార్కెటింగ్ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవిలో ఇబ్బందులు పడకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు మున్సిపాలిటీని రెండు విభాగాలుగా చేసుకొని పర్యటనలు చేయాలన్నారు. జిల్లాలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వాడుకలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించేలా కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కొత్తవారితో పని చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కమిషనర్ శ్రీనివాస్, మిషన్‌భగీరథ ఎస్‌సీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

45రోజుల్లో డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పంపిణీకి సిద్ధం చేయాలి : కలెక్టర్

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 18 : 45 రోజుల్లో డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీకి సిద్ధం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండల పరిధిలోని కేసారం వద్ద ఇందిరమ్మ ఫేజ్ -2 డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, తాళ్ల ఖమ్మంపహాడ్‌లో ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. అన్ని ఇండ్లకు కరెంట్, నీటి వసతి, వాటర్ సంప్, సెప్టిక్ ట్యాంక్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తాసీల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ డీఈ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

లిఫ్ట్ పైప్‌లైన్ బాధితులకు నష్టపరిహారం అందిస్తాం : ఆర్డీఓ

చింతలపాలెంలో రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్

చింతలపాలెం, అక్టోబర్ 18 : ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ పైపులైన్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం అందిస్తామని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో పైప్‌లైన్ కింద భూములు కోల్పోతున్న రైతులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. వెల్లటూరులో 80 ఎకరాలు, చింతలపాలెంలో శివారులో 26.20 గుంటలు భూ సేకరణ చేసినట్లు తెలిపారు. వాటిలో 68 ఎకరాల్లో పంపుహౌజ్ నిర్మించనున్నట్లు తెలిపారు. పైప్‌లైన్ కింద నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం అందిస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భూములను ప్రభుత్వ మార్కెట్ ధరకు కాకుండా, బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. పైప్‌లైన్ కింద కొందరు రైతుల సగం భూమి పోగా.. మిగిలిన సగాన్ని కూడా ప్రభుత్వమే తీసుకోవాలని ఆర్డీఓను కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్ సురేందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ బాడ్మింటన్‌కు ఎస్‌వీ కళాశాల విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశులు

సూర్యాపేట అర్బన్, అక్టోబర్ 18 : ఎంజీయూ పరిధిలో నిర్వహించే ఇంటర్ కాలేజియేట్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు పట్టణంలోని ఎస్‌వీ డిగ్రీ కళాశాల విద్యార్థులు షేక్ నిహాల్, సీహెచ్ కార్తీక్ ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ వెంకటేశులు శుక్రవారం వీరిని అభినందించారు. ఈ నెల 25 నుంచి 29 వరకు చెన్నైలో నిర్వహించే పోటీల్లో వీరు పాల్గొననున్నట్లు తెలిపారు. పీడీ వెంకన్న, అధ్యాపకులు కృష్ణ, మధు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి : రేణుక

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 18 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. స్థానిక లెనిన్ నగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూర్ : 9182777638

రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలు

• కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు బీఎల్‌ఆర్, వీరేశం

చిట్యాల : గుండ్రాంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం, గుత్తా అమిత్‌రెడ్డి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 18 : రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ పీఏసీఎస్ ఆధ్వర్యంలో అవంతీపురం వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధాన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇప్పటి వరకు 185 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, ఒకటి రెండు రోజుల్లో పూర్తి స్థాయి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు. ధాన్యం తూకాల్లో, ఏమైనా ఇబ్బంది ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, దీనికోసం 9963407064 నంబర్‌తో నల్లగొండలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ మరీశ్, రాష్ట్ర రైస్ మిల్లుల సంఘం అధ్యక్షుడు కర్ణాటి రమేశ్, మిర్యాలగూడ అధ్యక్షుడు శ్రీనవాస్, తాసీల్దార్ హరిబాబు, ఎంపీడీఓ శేషగిరి శర్మ, పీఏసీఎస్ సీఏ మచ్చ లచ్చయ్య, మార్కెట్ అస్టెంట్ సెక్రెటరీ మధు బాబు, రఘుపతి రెడ్డి పాల్గొన్నారు.

కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, ఏపీ లింగోటం, నార్కట్‌పల్లిలో శుక్రవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. తాసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధాకర్, కాంగ్రెస్ నాయకులు సట్టు సత్తయ్య, దూదిమెట్ల సత్తయ్య, దూదిమెట్ల స్రవంతి, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఐతరాజు యాదయ్య పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశంప్రారంభించారు. రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ దయాకర్‌రెడ్డి, తాసీల్దార్ కృష్ణ పాల్గొన్నారు.

పంట రుణాలను నవంబర్ 5 నాటికి పూర్తి చేయాలి

బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ నారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నల్లగొండ, అక్టోబర్ 18 : వానకాలానికి సంబంధించిన పంట రుణాలను నవంబర్ 5 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ నారాయణ రెడ్డి బ్యాంకర్లకు సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నవంబర్ మొదటి వారంలోగా గృహ, విద్యా రుణాల్లో కనీసం 50శాతం గ్రౌండింగ్ పూర్తి చేయటంతో పాటు సూక్ష్మ తరహా యూనిట్ల మంజూరు కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఐకేపీ, మెప్మా అమలు చేసే బ్యాంకు రుణాలను వేగవంతం చేయాలన్నారు. వ్యవసాయ రుణాలతోపాటు ఆర్థిక, చేయూత, తదితర యూనిట్లు అమలు చేయడంలో బ్యాంకర్లు చొరవ చూపాలని తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్, డీఎఫ్ఓ రాజశేఖర్, ఎల్‌డీఎం శ్రామిక్, ఆర్బీఐ డీజీఎం పృథ్వీ, నాబార్డ్ డీడీఎం సత్యనారాయణ, పరిశ్రమల శాఖ జీఎం కోటేశ్వర్‌రావు, డీఏఓ శ్రవణ్ కుమార్, డీటీడీఓ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

జిల్లాలో 22 మిల్లుల్లో పత్తి కొనుగోలు

నల్లగొండ : జిల్లాలో 22 జిన్నింగ్ మిల్లుల్లో ఈ వానకాలం సీజన్‌కు సంబంధించి పత్తి కొనుగోలు చేయనున్నట్లు కలెక్టర్ నారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీసీఐ ఆధ్వర్యంలో నేటి నుంచి ఈ పత్తి కొనుగోళ్లు జరగనున్నాయని, రైతులు 8 నుంచి 12శాతం లోపు తేమ ఉన్న పత్తిని మాత్రమే మార్కెట్లల్లోకి తీసుకురావాలని సూచించారు. క్వింటాకు రూ.7,521 మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించిందని, ఎనిమిది శాతం తేమ ఉంటే పూర్తి స్థాయిలో మద్దతు ధర వస్తుందని తెలిపారు.

21 నుంచి డీఈఈ సెట్ సర్టిఫికెట్ల పరిశీలన

రామగిరి, అక్టోబర్ 18 : డీఈఈ సెట్-2024లో ర్యాంకులు సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ పరిశీలన ఈ నెల 21న నిర్వహిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ కె.నర్సింహ ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్ పరిశీలన పూర్తయిన విద్యార్థులు ఈ నెల 23నుంచి 26 వరకు కళాశాలల ఎంపిక వెబ్ ఆప్షన్ ఇచ్చుకోవాలని పేర్కొన్నారు. సీట్ల కేటాయింపు ఈ నెల 30న జరుగుతుందని, నవంబర్ 4 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

కేజీబీవీల్లో ఖాళీల భర్తీకి నేడు కౌన్సెలింగ్ : డీఈఓ

రామగిరి, అక్టోబర్ 18 : జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రత్యేకాధికారులు, పీజీసీఆర్‌టీ, సీఆర్‌టీలు, పీఈటీ పోస్టులకు జనరల్ మెరిట్ జాబితాలో 1:1 లో ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 19న హాజరు కావాలని డీఈఓ భిక్షపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు డీఈఓ కార్యాలయాలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తోపాటు ఒక సెట్ జీరాక్స్, పాస్ ఫొటోలతో రావాలన్నారు.

ఉత్సాహంగా ఉర్సు

ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

రామగిరి, అక్టోబర్ 18 : నల్లగొండ గడియారం సెంటర్‌లో సయ్యద్ హజరత్ లతీఫుల్లా షా ఖాద్రి ఉర్సు రెండో రోజు కొనసాగింది. భక్తులు, యువత అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆ ప్రాంతం సందడిగా కనిపించింది. శుక్రవారం కావడంతో చాలా మంది దర్గా మెట్ల వద్ద దీపాలు వెలిగించి భక్తి భావం చాటారు. గుట్ట కింద ఏర్పాటు చేసిన దుకాణాలు కొనుగోలు దారులతో కిటకిటలాడాయి.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు : సీఐ

ఇష్టానుసారంగా పార్కింగ్ చేసిన వాహనాలను సీజ్ చేస్తున్న ట్రాఫిక్ సీఐ డి.రాజు

నీలగిరి, అక్టోబర్ 18 : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఇతరులకు ఇబ్బందులు కలిగించేలా వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవని నల్లగొండ ట్రాఫిక్ సీఐ డి.రాజు అన్నారు. నల్లగొండ పట్టణంలోని రామగిరి, క్లాక్‌టవర్ సెంటర్, పాత బస్తీ, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నో పార్కింగ్‌లో వాహనాలు నిలిపి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సుమారు 50 వాహనాలను శుక్రవారం సీజ్ చేశారు. అనంతరం వాహనదారులకు స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. వాహనదారులు పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలు నిలపాలని సూచించారు.

తిరుమలగిరిలో కొనసాగుతున్న భూ సర్వే

తిరుమలగిరి(సాగర్), అక్టోబర్ 18: మండలంలో భూ సమస్యలపై పైలట్ ప్రాజెక్టుగా ఎంపికలో భాగంగా మండలంలోని నేతాపురం శివారులో గట్టుమీదితండా, ఎల్లాపురం గ్రామ శివారులో సుంకిశాలతండాలో కొనసాగుతున్న భూసర్వేను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం, ల్యాండ్ రికార్డ్ శ్రీనివాస్, డీఐ రమణయ్య, రమాకాంత్‌రెడ్డి, శ్రీను, ఆర్ఐ సందీప్, కృష్ణయ్య, సర్వేయర్ విజయ్, లక్ష్మణ్, ఖదీర్, స్వప్న, వెంకటేశ్వర్లు, నాయకులు మునినాయక్, బద్రినాయక్, రామకృష్ణనాయక్, శంకర్‌నాయక్, సేవానాయక్, జబ్బార్‌నాయక్ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ జాతీయ శిబిరానికి ఎంజీయూ వలంటీర్లు

రామగిరి, అక్టోబర్ 18 : ఎన్ఎస్ఎస్ జాతీయ శిబిరానికి ఎంజీయూ నుంచి వెళ్లే విద్యార్థులను శుక్రవారం ఎంజీయూలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి అభినందించారు. ఈ నెల 22నుంచి 31వరకు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరిగే శిబిరంలో ఎంజీయూ ఖ్యాతి చాటాలని అల్వాల రవి కోరారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.మద్దిలేటి, జూనియర్ అసిస్టెంట్ ఆర్.హరికిషన్‌రావు పాల్గొన్నారు.

హాలియాలో డివిజన్ స్థాయి స్కూల్ గేమ్స్

హాలియా, అక్టోబర్ 18 : హాలియాలో కబడ్డీ, వాలీబాల్, ఖోకో ఆటలకు సంబంధించి శుక్రవారం డివిజన్ స్థాయి స్కూల్‌గేమ్స్ నిర్వహించారు. 10 మండలాల్లోని ఆయా పాఠశాలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు పీడీ, స్కూల్‌గేమ్స్ డివిజన్ నాయకుడు కోడిముర్రు వెంకట్రాంరెడ్డి తెలిపారు. పీఈటీలు చెన్ను డోమినిక్, కాకునూరి రమేశ్, ఆవుల చంద్రశేఖర్, యడవల్లి రాంబాబు, పరమేశ్, మంగ్యనాయక్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

చిట్యాల : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో చిట్యాలలోని లొయోలా టెక్నో స్కూల్‌కు చెందిన విద్యార్థులు మేడి యశ్వంత్, గ్యార శశికుమార్, సంతోష్‌రెడ్డి, గోలి సాయిరాం, ఉపేందర్ రాష్ట్ర స్థాయి పోటీలకు.. గాయత్రి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎండీ జమీరుద్దీన్ తెలిపారు.

ఆరు గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల

నందికొండ, అక్టోబర్ 18 : నాగార్జునసాగర్‌కు శ్రీశైలం నుంచి 89,678 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుండడంతో డ్యామ్ ఆరు క్రస్ట్ గేట్ల ద్వారా 48,540 క్యూసెక్కుల నీటిని ఎన్నెస్పీ అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. ఎడమ కాల్వ ద్వారా 6,173 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 3,371 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,394 క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 400 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

రైతు ధర్నాను విజయవంతం చేయాలి : మాజీ జడ్పీటీసీ బలరాములు

మాట్లాడుతున్న తరాల బలరాములు

కట్టంగూర్, అక్టోబర్ 18 : అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శనివారం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో రైతు ధర్నాను నిర్వహించనున్నట్లు మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు అన్నారు. కట్టంగూర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి అధికాంలోకి వచ్చాక కొత్త నిబంధనలు తేవడంతో సన్న, చిన్న కారు పేద రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ధర్నా కార్యక్రమానికి రైతులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మాజీ సర్పంచ్‌లు గుర్రం సైదులు, దాసరి సంజయ్, పనస సైదులు, నాయకులు పెద్ది బాలనర్సయ్యగౌడ్, అంతటి శ్రీను, ఊట్కూరి శంకర్, వడ్డె సైదిరెడ్డి, గుడంఆల శ్రీను, మంగదుడ్ల వెంకన్న, షేక్ జానీ పాషా, బోడ యాదగిరి, బెల్లి సుధాకర్, రాజకొండ యాదయ్య పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఎస్ఈగా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ

నల్లగొండ సిటీ, అక్టోబర్18, : టీజీఎస్‌పీడీసీఎల్ సర్కిల్ ఎస్ఈగా నియమితులైన ఎ. వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఈగా పని చేసిన పాల్‌రాజు ఇటీవల సస్పెన్షన్‌కు గురికాగా ఆయన స్థానంలో యాద్రాద్రి భువనగిరి జిల్లా కన్‌స్ట్రక్షన్ డీఈకి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్ఈగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లును నల్లగొండకు బదిలీ చేయడంతో ఈ మేరకు బాధ్యతలను స్వీకరించారు.

త్రిపురారం ఏఈగా బాలునాయక్

త్రిపురారం: మండల విద్యుత్ ఏఈగా శుక్రవారం అడావత్ బాలునాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏఈగా పనిచేసిన రవీందర్‌రెడ్డి బదిలీపై మిర్యాలగూడకు వెళ్లగా హాలియాలో పనిచేస్తున్న బాలునాయక్ ఇక్కడికి వచ్చారు.

నిరుద్యోగులపై లాఠీచార్జ్ సరికాదు : నవీన్‌కుమార్

నవీన్‌కుమార్

గరిడేపల్లి, అక్టోబర్ 18 : న్యాయం కోసం శాంతియుతంగా పోరాడుతున్న నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేయడం సరికాదని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అశోక్‌నగర్‌లో పోరాడుతున్న నిరుద్యోగులను పెయిడ్ ఆర్టిస్టులుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సోషల్‌మీడియాలో ట్రోల్ చేయడం సరికాదన్నారు. వెంటనే జీఓ నంబర్ 29ను రద్దు చేసి కేటగిరీల వారీగా మార్కులను రిలీజ్ చేసి, గ్రూప్ -1 రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

చింతలపాలెం : పట్టుబడిన రేషన్ బియ్యంతో ఎస్ఐ అంతిరెడ్డి

పాలకవీడు, అక్టోబర్ 18 : మండలంలోని ఎల్లాపురం గ్రామ శివారులో గరిడేపల్లి మండలం కోనాయిగూడెం గ్రామానికి చెందిన జిల్లా సత్యనారాయణ, హనుమంతు కలిసి 60క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గురువారం రాత్రి రెండు ట్రాక్టర్లలో తరలిస్తుండగా ఎల్లాపురం గ్రామ శివారులో పట్టుకున్నట్లు ఎస్ఐ లక్ష్మీ నర్సయ్య తెలిపారు. రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని సివిల్ సప్లయ్ డీటీ రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చింతలపాలెం : మండల పరిధిలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన పులి గోపి ఇంట్లో పీడీఎస్ బియ్యాన్ని అశోక్ లీల్యాండ్ వాహనంలో లోడ్ చేస్తున్నారనే సమాచారం మేరకు దాడులు జరిపి 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. గోపితో పాటు డ్రైవర్ ఖాసీంపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పుస్తక పఠనంతోనే నేర సంస్కృతికి చెక్ : నాగేశ్వర్‌రావు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తెలంగాణ స్టేట్ పీపీ నాగేశ్వర్‌రావు

కోదాడ, అక్టోబర్ 18 : నేర సంస్కృతిని తుది ముట్టించడానికి, సమాజ సమతుల్యతను సాధించటానికి పుస్తక పఠనమే పనిముట్టని తెలంగాణ స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు అన్నారు. రచయిత జూలూరు గౌరీశంకర్ రచించిన ఆత్మకథనాత్మక దీర్ఘకావ్యం జూలూరు పథం గ్రంథాన్ని ఉమ్మడి జిల్లాలోని 94 గ్రంథాలయాలకు బహూకరించే కార్యక్రమ సభ శుక్రవారం కోదాడ పెన్షనర్స్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో గ్రంథాలయాలను అభివృద్ధి పరిస్తేనే సమాజం ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యుడు ప్రసేన్, డాక్టర్ జాస్తి సుబ్బారావు, రాయపూడి చిన్ని, పార సీతయ్య, సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, బద్ధం భద్రారెడ్డి, బంగారు నాగమణి, ఎస్ ఆర్కే మూర్తి, వెంకటేశ